# దీప వృక్షం

సుప్రసన్న

సుప్రసన్న

# దీప వృక్షం

**శ్రీ వాణీ ప్రచురణలు**

9-1-190, గిర్మాజీపేట,

వరంగల్ - 506 002

**DEEPA VRIKSHAM**
by
**Prof. KOVELA SUPRASANNA CHARYA**

September, 2004

© Writer

*For Copies :*

**KOVELA SRINIVAS**
Srivani Prachuranalu
9-1-190, Girmajipet
Warangal - 506 002
Phone : 0870-2437999

&

All Branches of
**VISHALANDHRA PUBLISHING HOUSE**
Abids, Hyderabad

*Printed at :*
**KESHAVA GRAPHICS**
14-1-54, Mattewada,
Warangal
Ph. 2429866

సద్గురు శ్రీ కందుకూరి శివానందమూర్తి భీమునిపట్నం

28-6-2003

ఈ గ్రంథము నా అంతరంగ బంధువులలో ఒకడైన చిరంజీవి ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యగారి రచన. ఇది ఒక కథ కాదు, నాటిక కాదు, ఒక ఉపన్యాసము కాదు, వ్యాససంపుటి కాదు, ఒక సిద్ధాంత ప్రవచనము కాదు.

ఒక వ్యక్తి తన ఆవరణలో అచేతనంగా నిద్రించి, సుషుప్తిని, స్వప్నాన్ని, తెలివిలోని అనుషంగాలను విసర్జించి స్వయంసమృద్ధిని, స్వాతంత్ర్యాన్ని ఆర్జించే యత్నం ఆరంభించాక, తాను పూర్వరంగంలో అనాలోచితంగా సహజంగానే చూచిన ప్రపంచము సరిక్రొత్తగా అర్థమవటం మొదలెడుతుంది. అనేక వస్తువులు, వ్యక్తులు, సంఘటనలు, బాంధవ్యాలు నేటివరకూ ఉన్న అనుభవాలు అన్నీ ఈ క్రొత్త చైతన్యం లోంచి చూడడం మొదలుపెడతాడు. తన పూర్వపు వ్యక్తిత్వాన్ని కూడా ఈ నూతన వ్యక్తి చూడడం మొదలు పెడతాడు. దాని కొక ఉపక్రమోపసంహారములు ఉండవు (Random Observations). ఆ భావతరంగాలే ఈ గ్రంథం. ఈ నిర్ణయాలు, నిర్వచనాలు, అర్థాలన్నీ అంతిమసత్యాలుగా భావించ నక్కరలేదు. ఆ భావుకుడే దానికి ఇంకా తుదిమెరుగులు పెట్టవచ్చు. అది అతడి ప్రస్థానంలోని మజిలీలని బట్టి ఉంటుంది. అందువల్ల అది నిరంతరం.

చిరంజీవి సుప్రసన్న దీనికి 'దీపవృక్ష'మని పేరు పెట్టారు. దీపవృక్షమంటే దీపస్తంభము అని అర్థం. దీపము అంటే లత అనే అర్థం కూడా ఉన్నది. ఆలయ ప్రాంగణంలో ఒక స్తంభాకారాన్ని నిర్మించి, దానినిండా దీపాలు అమరుస్తారు. దీపాలు వెలిగించినపుడు అది ఒక అచేతనమైన శిలామూర్తి. మానవశరీరంలో మూలాధారం నుంచి సహస్రారం వరకూ ఒక దీపవృక్షమున్నది. ఇడా, పింగళలు సుషుమ్న చుట్టూ లతగా పైకి ఎగబ్రాకి

ఉన్నాయి.  మూలం నుంచి చైతన్యం మేలుకున్నాక ఈ లతలతో సహా ఆద్యంతము ఈ దీపస్తంభం వెలుగులతో నిండుతుంది.  అది ఈ క్షుద్ర బ్రహ్మాండమైన మానవశరీరంలో బ్రహ్మాండాన్ని ఆవిష్కరింప చేసుకోవడం అన్నమాట.  ఆ సాధకయోగి పరమావధి.  ఆ మార్గమధ్యంలో ఎన్నో మినుకులు, వెలుగులు.  అంతా ప్రస్థానమే.  అలాంటి ప్రస్థానంలో ఉన్న మరొక ఆప్తునికి ఒక లేఖగా దీన్ని భావించినా అది సత్యమే కాగలదు.  ఇది చదివి మిక్కిలిగా ఆనందించినాను.

శుభమస్తు.

– *శివానందమూర్తి*

కన్నబిడ్డలకు,

చదువుకున్న బిడ్డలకు,

గురుభావం పెంచుకున్న బిడ్డలకు,

అందరికీ -

ఈశ్వరానుగ్రహం వల్ల

శ్రేయస్సూ, ప్రేయస్సూ సమృద్ధిగా కలుగవలెనని

కోరుకుంటూ

ఈ కానుక

- సుప్రసన్న

# ముందుమాట

ఈ భావాల ఉద్గమం అంతా 2001 అక్టోబర్ నుంచి ఏప్రియల్ 2002 దాకా అప్పుడప్పుడూ సాగింది. ఈ పొంగు వెనుక ఒరిపిడి ఉన్నది. మథనం ఉన్నది. ఇది ఒక వ్యక్తిత్వ పార్శ్వం. జీవనంలోని అన్ని కోణాలకు సంబంధించిన విచారణ అంతా దీని మూలంలో ఉన్నది.

కొన్ని స్ఫురణలు, బోధలు కొన్ని, క్లిష్ట
జీవన వ్యాఖ్య, లీశ్వరార్చిస్సు రుచులు

ఇన్ని నిజాలుగా చెప్పుకున్నా, అన్నీ ఈశ్వరార్చిస్సులో సంగమించవలసిందే.

బ్రతుకంతా నాకు మథనంగానే సాగిపోతున్నది. ఎక్కడా ఏ ఘట్టంలోనూ దగ్గరా నిలువనీయదు. ఇలా సాగింపజేసే చేతన 'సుతరసి' కావాలి. నావలాగా కాకుండా మంథానాచలం వలె లోతు లెరుగటం, అనుభవాల సుడిగుండాలనుంచి బయటపడటం అంతా ఆవలిగట్టుకు చేరటానికే.

జీవితంలో ఇదొక భాగం – అయితే కేంద్ర మందున్నదే ప్రేరకమైన స్రోతస్సు.

గురుదేవులు సద్గురు శ్రీ శివానందమూర్తి చల్లని చూపులు ఈ రచన సాగుదల యెడల తోడుగా వెంటనే ఉన్నాయి.

జిజ్ఞాసువులకు భావుకులకు నమస్కారాలతో –

– సుప్రసన్న

# దీప వృక్షం

- శ్రీ గురువుల నాశ్రయించినవానికి
  కర్మక్షయ మార్గం ఏర్పడుతుంది స్వయంగా
  కర్మద్వారం విడిచి బ్రహ్మమార్గంలోకి ప్రయాణిస్తాడు.
  క్రమంగా సుఖదుఃఖాల యందు
  అలిప్తత ఏర్పడుతుంది.
  లక్ష్యశుద్ధి తొలుత - చివరకు లక్ష్యసిద్ధి కలుగుతుంది.
- బ్రతుకు మూలం లోనికి వెదుక్కుంటూ పోతే
  "నేను" దగ్గరకు పోతుంది.
  చావు మూలం లోనికి వెదుక్కుంటూ పోతే కూడా
  "నేను" దగ్గరకే చేరుతుంది.
  "నేను"కు ఆద్యంతములూ గోచరం కావు.
- జ్ఞానేంద్రియాలలో మన అధీనంలో ఉండేది ఒక్క నేత్రమే.
  మిగతా నాలుగూ ఎదురుపడ్డ అనుభవాన్ని కాదనలేవు.
  అందుకే "సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్" అన్నారు.
  స్వేచ్ఛ కలిగి వుండటం ఉత్తమత్వానికి సూచన.
- నిరంతరం ఎదురుచూడటం, ఆర్తి పొందటం,
  విరహాన్ని భరించలేకపోవటం, వాసకసజ్జికయో అభిసారికయో కావటం
  ఇదంతా జీవుడు పొందే దుఃఖం.
  అసంతృప్తి వల్ల ఈ లోకంలో ఏదీ
  చివరి అంచుకు చేరినట్లు అనిపించదు.
  ఆగిపోని ఆరాటం, రాత్రింబవళ్లు అదే ఆలోచన.
  దాన్ని పొందేదాకా ఈ స్థితి.
  పొందిన తరువాత తాను లేకపోవటం.

ఇదీ తపస్సు.

- స్నేహం, వాత్సల్యం, ప్రేమ
  ఇతరులతో తాదాత్మ్యం పొందేందుకు ఉపకరిస్తాయి.
  ఇతరులతో తాదాత్మ్యం
  అసూయనూ, ద్వేషాన్నీ, పాపభావాన్నీ తొలగిస్తాయి.

- ప్రణయంలో మమకారం ఉన్నది.
  ప్రేమలో ఆత్మప్రతిఫలనం ఉన్నది.
  మమకారంలో తన దనుకున్నది దూరమైతే దుఃఖం.
  ప్రేమ మమతారహితం కావటం వల్ల దుఃఖం కలిగించదు.
  ఎక్కడున్నా అది తనను ప్రతిఫలిస్తూ తనదిగానే ఉంటుంది.
  మమకారం స్థానంలో ప్రేమను నిలిపితే సమబుద్ధి వస్తుంది.
  రుక్మిణీ సత్యభామలు ఇద్దరికీ ఇదే భేదం.
  మమకారం సత్యకు దుఃఖం తెచ్చిపెట్టింది.
  రుక్మిణీదేవి స్వామి ఎక్కడ ఉన్నా
  ఆత్మతో నిత్యానపాయినిగా
  ఆయనకు అత్యంత సమీపంలోనే ఉండిపోయింది.

- సర్వసంపదలూ ఉన్న ఒక సంసారి
  ఒక యోగి దగ్గరకు వెళ్లాడు.
  యోగి ఎందుకోసం వచ్చావని అడిగితే,
  సంసారి అన్నాడు - సుఖాన్ని వెతుక్కుంటూ వచ్చానని.
  యోగి అన్నాడు - ఇక్కడంతా సుఖమే,
  నీక్కావలసినంత తీసుకుపో అని.

- తెల్లవారగానే గగనమంతా క్రమ్ముకుంటూ, పక్షి గూట్లోంచి
  బయటకు వచ్చి ఎగురుతున్నది - అది బ్రతుకు.
  ఒక పాము వంకరటింకరగా ప్రాకుతూ పుట్టలోనికి

దూరుతున్నది - ఇది మృత్యువు.
అక్కడ విస్ఫారిన ప్రీతి భావం -
ఇక్కడ కుంచించుకుపోయే భయం.

- సుఖదుఃఖాలు రెండూ పంచుకునే వాళ్ళ కోసం చూస్తాయి.
సుఖభావం పంచుకున్నప్పుడు సాంద్రతరమవుతుంది.
దుఃఖం పంచుకున్నప్పుడు పలుచబడి క్రమంగా తొలగిపోతుంది.

- నిత్యజీవితంలో ఏ సంబంధం లేని అంశాలలో
సుఖదుఃఖాలు పొందటం అరుదైన అంశమే.
ఎక్కడో గుజరాత్‌లో భూకంపం వస్తే -
ఎక్కడో వేలమంది జనం బానిసతనం నుంచి విముక్తమైతే
పొందే దుఃఖమూ, సుఖమూ విశ్వమయ చైతన్యాన్ని పొందటం వల్ల వచ్చేవి.
ఈ పరోక్షానుభవం లోకాన్ని మనకు సన్నిహితం చేస్తుంది.

- దుఃఖపడదలచుకున్నవాడికి అంతులేని సమస్యలు.
ఏ అమెరికా అధ్యక్షుణ్ణో కాలేదనీ దుఃఖపడవచ్చు.
దుఃఖపడదలచుకోకపోతే వాణ్ణి దుఃఖపెట్టే అంశం ఏదీ ఉండదు.
చివరకు కనీసం భౌతికావసరాలు తీరకపోయినా
బాధపడతాడు కాని దుఃఖపడడు.

- సగుణబ్రహ్మము సత్యము - నిర్గుణ బ్రహ్మము ఋతము.
ఒకటి వ్యక్తము - రెండవది అవ్యక్తము.
ఒకటి విశ్వము - రెండవది విశ్వాతీతము.
"జన్మాద్యస్య యతః" అన్న సూత్రం సగుణ బ్రహ్మమును గురించి చెప్పేది.
"ఆనందమయోభ్యాసాత్" అన్నది నిర్గుణ బ్రహ్మమును గురించి చెప్పేది
సగుణము అవతరించిన బ్రహ్మ చైతన్యము.

- ప్రార్థనలో అర్థమును కోరటం ఉన్నది.
ధ్యానంలో ఏకీభావం ఉన్నది.

ప్రార్థన ఎంతసేపు ఎన్నిసార్లు చేసినా అపరిపూర్ణమైంది.
సాధన కోసం ధ్యానమే అవసరమైంది.
లిప్తపాటు తాదాత్మ్యం లభించినా
ధ్యానం అతీత స్థానానికి తీసుకుపోతుంది.
అక్కడ కోరదగిందేమీ లేదు.
ఎందుకంటే కోరేందుకు నీవు కూడా మిగలవు.

- బ్రతుకు - కేవలం కనడం కోసం, వినడం కోసం, చనటం కోసమేనా?
ప్రకృతిలో ఉన్న అమూల్యమైన నిధులను వ్యయం చేయటానికా?
బ్రతుకు - సమష్టి జగత్తును తనలో ప్రతిఫలించటం కనటానికి,
అంతస్సులో నుండి ప్రణవనాదం వినటానికి,
విశ్వచైతన్యాన్ని మనోముఖాన తినటానికి,
ఆత్యంతికంగా తన్ను తాను కోల్పోవటానికి.

- పదిమందిలో ఉన్నా హఠాత్తుగా అంతస్సులోకి జారిపోతారు.
పరాకుగా ఉన్నదంటారు.
భావ సందోహ తరంగాలు వెంట వెంట తట్టుతున్నప్పుడు
ఒంటరితనం వస్తుంది. ఆ భావజగత్తులో సంలీనత పొందుతారు.
కళాకారులందరూ అంతే.

- యోగి కూడా జగత్తు పరిమితులను దాటి
సచ్చిదానందముల పరిమితులను స్పృశించినప్పుడు అతడూ ఒంటరివాడే.
బాహ్యజగత్తు దృష్ట్యా ఏకాకిగా ఉన్నా
ఆతడు తనలో ఒక విశిష్టమైన ప్రపంచంతో
నిరంతర సహవాసం చేస్తుంటాడు.
బయటివాళ్లకు అది జడత్వంగా తోచవచ్చు.

- సృజన వేళలో కళాకారులందరూ జాగ్రద్దశలోనే
స్వప్నావస్థలోకి జారిపోతారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Deepa+Vrikshame**

* * *